# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 484 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్,గురువారం.09.10.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి









## ఢిల్లీలో భారీగా పట్టుబడిన ఎర్రచందనం.



**డిల్లీ హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

10 టన్నుల ఎర్రచందనం పట్టుకున్న పోలీసులు. ఇద్దరు స్మగ్లర్లను అరెస్ట్ చేసిన పోలీసులు

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోదీ.



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

పుతిన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ. భారత్, రష్యా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం అవుతాయని పేర్కొన్న నేతలు. పుతిన్ భారత పర్యటన కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపిన ప్రధాని.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు




**డిల్లీ హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

నాలుగు రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం రూ. 12,328 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టబోయే ఈ ప్రాజెక్టులు ఎంతో మేలు చేస్తాయని కేంద్రం స్పష్టం దేశల్పార్-హాజీపీర్-లూనా, వయోర్-లాఖ్‌పట్ కొత్త లైన్(గుజరాత్ 145 కి.మీ) సికింద్రాబాద్(సనత్‌నగర్)-వాడి 3వ, 4వ లైన్(కర్ణాటక-తెలంగాణ 173 కి.మీ) భాగల్పూర్-జమాల్‌పూర్ 3వ లైన్(బీహార్ 53 కి.మీ) పుర్కాటింగ్-న్యూ టిన్సుకియా డబ్లింగ్(అసోం 194 కి.మీ)

## కడప ఎస్పీ కార్యాలయానికి వచ్చిన వివేక కుమార్తె సునీత దంపతులు.



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

నూతన ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ను కలిసిన సునీత, రాజశేఖర్‌రెడ్డి. వివేక హత్య కేసు పూర్వపరాలను ఎస్పీకి వివరించిన సునీత దంపతులు.

## ఎస్సీలకు అత్యున్నత స్థానాన్ని జీర్ణించుకోలేకే సిజెఐ గవాయ్ పై దాడి - ప్రజా పక్ష-దళిత నేత-మెహర్ బాబా

### సనాతన ధర్మంలో ఇలాంటి ఉన్మాదచర్యలకు స్థానం ఉండదు

**నివాస్ న్యూస్ తిరువూరు : అక్టోబర్ 8**



ఎస్సీలు అత్యున్నత స్థానాన్ని జీర్ణించుకోలేక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజేఐ గవాయి పై దాడి చేసిన రాకేష్ కిషోర్. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు అత్యున్నత స్థానాలను జీర్ణించుకోలేకే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడికి ప్రయత్నం జరిగిందని తిరువూరు నియోజకవర్గ,ప్రతిపక్ష,ప్రజాపక్ష దళిత నేత మెహర్ బాబా ఆరోపించారు. ఒక ప్రకటనలో మెహర్ బాబా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై రాకేష్ కిషోర్ అనే న్యాయవాది బూటుతో దాడికి యత్నించటం ఒక ఉన్మాద చర్యగా అభివర్ణించారు.

ఈ దాడిని భారతన్యాయ వ్యవస్థ పై దాడిగా చూడాలన్నారు.

ఎస్సీలు ఉన్నత స్థానాలలో ఉండడాన్ని ఓర్వలేక వివక్ష, ద్వేషపూరిత భావంతో రాకేష్ కిషోర్ దాడికి ప్రయత్నించాడన్నారు. రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై బూటుతో దాడి పాల్పడుతూ సనాత ధర్మాన్ని కాపాడుతున్నానంటూ వ్యాఖ్యలు చేయడం మత విద్వేషాలను రెచ్చకొట్టే ప్రయత్నంలో బాగమేనని అన్నారు.న్యాయమూర్తి పై బూటుతో దాడి చేయడాన్ని సనాతన ధర్మం సమర్ధిస్తుందా అని ప్రశ్నించారు. దేశ ప్రజల దృష్టిని ఆకర్షించడం,సనాతన ధర్మం కాపాడుతున్నానంటూ ప్రచారం చేసుకోవాలనే తప్పుడు ఆలోచనలతోనే సిజెఐ పై నిందితుడు దాడికి ప్రయత్నించాడన్నారు. సాటివారి పట్ల క్షమాగుణం, సహనం,ఓర్పు ఉండాలని సనాతన ధర్మం సూచిస్తుందన్నారు. సనాతన ధర్మంలో నైతిక విలువలను గౌరవిస్తూ దాడికి ప్రయత్నించిన రాకేష్ కిషోర్ ను క్షమించి విడిచి పెట్టాలని అదేశించి సిజెఐ గవాయ్ తన క్షమాగుణం,సహనం, హుందాతనాన్ని చూపించారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాకేష్ కిషోర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందేనని ప్రతిపక్ష,ప్రజాపక్ష,దళిత నేత మెహర్ బాబా డిమాండ్ చేశారు.

## మెడికల్ కాలేజీలు ప్రవేట్కరణ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాలని వైఎస్ జగన్ నిర్ణయం!

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**



కోటి సంతకాలు కార్యక్రమం చేపట్టనున్న వైఎస్ జగన్ !

ఏపీలో సమస్యలపై గవర్నర్ ను కలవనున్న వైఎస్ జగన్ !ఈ నెల 10 నుంచి 22 వరకు రచ్చబండ కార్యక్రమాలు !

రచ్చబండ, కోటి సంతకాల సేకరణ,గవర్నర్ ని కలవడం..

నియోజకవర్గం, జిల్లా స్థాయిలో నిరసనలు చేపట్టాలని నిర్ణయం! నియోజకవర్గాల్లో నవంబర్ 28న నిరసన ర్యాలీలు !జిల్లా కేంద్రాల్లో నవంబర్ 12న ధర్నాలు! ప్రతి నియోజకవర్గం నుంచి 50వేల సంతకాలు సేకరణ !నవంబర్ 26న గవర్నర్ ను కలవాలని నిర్ణయం!

## ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు జాటోత్ మధు నాయక్ గారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల నిర్వహించడం జరిగింది





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు జాటోత్ మధు నాయక్ గారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు గారు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు గారు పాలేరు నాయకులు నిన్న రవికుమార్ గారు జిల్లా ఉపాధ్యక్షులు రవి రాథోడ్ గారు నగిరిగంటి వీరభద్రం గారు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ గారు మరియు మండల నాయకులు ఆశావాహులు నలమసు శీను గారు సోనుపల్లి శీను గారు తదితర నాయకులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలపై అదే సందేహం !

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**



తెలంగాణ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ గురువారం అనుకున్నట్లుగానే జారీ కానుంది. హైకోర్టులో బుధవారం జరిగిన విచారణలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఇవ్వలేదు. గురువారం కూడా విచారణ సాగనుంది. గురువారం మధ్యాహ్నం తిరిగి విచారణ జరుగుతుంది. మరిన్ని వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ హైకోర్టుకు చెప్పారు. దాంతో వాయిదా పడింది. ఇదే సమయంలో నోటిఫికేషన్ గురువారమే వస్తుందని.. తీర్పు వచ్చే వరకూ ఆపేలా స్టే ఇవ్వాలని పిటిషనర్లు చేసిన విజ్ఞప్తిని హైకోర్టు పట్టించుకోలేదు. అంటే తెలంగాణ స్థానిక ఎన్నికలకు .. ఎస్ఈసీ యథావిధిగా ఉదయం పదిన్నరకు నోటిఫికేషన్ జారీ చేస్తుంది. మొదట పరిషత్ ఎన్నికలకు నామినేషన్లు స్వీకరిస్తారు. రెండు దశల్లో జరగనున్న ఈ ఎన్నికలకు మొదటి దశకు నామినేషన్లు గురువారం నుంచి ప్రారంభమవుతాయి. గురువారం జరిగే విచారణలో హైకోర్టు జీవోపై స్టే ఇస్తే.. ప్రక్రియ ఆగిపోతుంది. ఒక వేళ ఎన్నికల ప్రక్రియపై స్టే ఇవ్వకపోయినా.. విచారణ కొనసాగిస్తే మాత్రం రాజకీయవర్గాలు తీవ్ర గందరగోళానికి గురవుతాయి. ఎందుకంటే జీవో కొట్టివేస్తే ఎన్నికల ప్రక్రియ చెల్లదు. అంటే.. రాజకీయ నేతలు, పార్టీల ప్రయత్నాలన్నీ నిర్వీర్యం అయిపోతాయి. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన రిజర్వేషన్ల జీవో న్యాయపరమైన ఆటంకాలు దాటుతుందని ఎవరూ అనుకోవడం లేదు. చట్టాలు ఆమోదం పొందలేదు. అయినా జీవోలు ఇచ్చారు. ఇలాంటి జీవోలకు న్యాయస్థానంలో ఆమోదం పొందగలిగితే.. ఇక వెల్లువగా అనేక అంశాల్లో చట్టాల్లేకుండా జీవోలు ఇచ్చేస్తారు. అందుకే ఈ జీవో విషయంలో ఎవరికీ నమ్మకం లేదు. హైకోర్టు గురువారం స్టే విధించడమో.. సమర్థించడమో చేస్తే.. రాజకీయపార్టీలకు పెద్ద టెన్షన్ తీరిపోతుంది. లేకపోతే విచారణ జరిగినంత కాలం ఉగ్గబట్టుకోవాల్సిందే.

## మద్యం మాఫియాను తయారు చేసింది జగన్ కాదా?



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

వైసీపీ పెద్దలకు దక్షిణాఫ్రికాలో మద్యం వ్యాపారాలు లేవా?.. కల్తీ మద్యం మూలాలన్నింటినీ బయటకు తెస్తున్నాం. కల్తీ మద్యం నిందితుల్లో ఎంతటివారున్నా వదిలిపెట్టబోం.. అవసరమైతే నిందితులపై పీడీ యాక్ట్ కింద కేసులు పెడతాం. కల్తీ మద్యం తయారీలో మా పార్టీ నేతలున్నారని తెలిసి సస్పెండ్ చేశాం. కల్తీ మద్యం నిందితులుఎన్నికల ముందు మా పార్టీలోకి వచ్చారు : మంత్రి కొల్లు రవీంద్ర

## ఏంది జగనన్నా..మీ నోటి వెంట నీతిసూక్తులా.




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

వైసీపీ ప్రభుత్వ లిక్కర్ పాపాలను కడిగేసిన టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. దెయ్యాలు వేదాలు వల్లించడం జగన్ కల్తీ లిక్కర్ గురించి మాట్లాడటం నూటికి నూరుశాతం ఒక్కటే. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.3500 కోట్ల స్కామ్ తో ప్రజల ప్రాణాలతో ఆడుకున్న ప్రభుత్వం మీది. మీ అక్రమార్జన కోసం నాణ్యత లేని జే బ్రాండ్స్‌తో వేలమంది ప్రాణాలు తీసి లక్షల మంది ఆరోగ్యాన్ని దెబ్బతీసి, అనేక కుటుంబాలను ఆర్థికంగా నాశనం చేసిన జగన్ రెడ్డీ ఏ మొహం పెట్టుకుని మీ లిక్కర్ పాలసీని సమర్థించుకుంటావ్.? ప్రపంచ రాజకీయ చరిత్రలో మీలా ఇంత పచ్చి అబద్ధాలు ఆడే మరొక నాయకుడు ఉండడు...ఉండబోడు : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి


## జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి సమావేశం




**హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

సమావేశానికి హాజరైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ, మజ్లిస్(ఎంఐఎం) తదితర పార్టీలు రానున్న ఉప ఎన్నికలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రవేశపెట్టిన కొత్త ఎన్నికల సంస్కరణలతో నిర్వహించబడనున్నట్లు వెల్లడి ఈ సంస్కరణలు మొదట బీహార్.. ఆపై దేశవ్యాప్తంగా జరగనున్న 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో అమల్లోకి వస్తాయని స్పష్టం.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు




**డిల్లీ హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

నాలుగు రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం రూ.12,328 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టబోయే ఈ ప్రాజెక్టులు ఎంతో మేలు చేస్తాయని కేంద్రం స్పష్టం దేశల్పార్-హాజీపీర్-లూనా, వయోర్-లాఖ్‌పట్ కొత్త లైన్(గుజరాత్ 145 కి.మీ) సికింద్రాబాద్(సనత్‌నగర్)-వాడి 3వ, 4వ లైన్(కర్ణాటక-తెలంగాణ 173 కి.మీ) భాగల్పూర్-జమాల్‌పూర్ 3వ లైన్(బీహార్ 53 కి.మీ) ఫుర్కాటింగ్-న్యూ టిన్సుకియా డబ్లింగ్(అసోం 194 కి.మీ)

## ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు: ఎస్సై వెంకటేశ్వర్లు.

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు**




నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రోజు నారాయణపేట బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలలో నారాయణపేట పోలీసులు గోపాల్, రవి కుమార్ లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్ ఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 108 ఉద్యోగులకు ఉచిత సేవలపై అవగాహన సదస్సు ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లాలోని డి ఎం హెచ్ ఓ. ఆఫీస్ లో వివిధ మండలాల కేంద్రాల్లో 108 మరియు 102 అమ్మఒడి అంబులెన్స్ లో పనిచేసే పైలెట్లకు మరియు ఎమర్జెన్సీ టెక్నీషియన్ల మరియు జిల్లా ప్రజలకు అందుతున్న సేవలు గురించి, అత్యవసర సమయంలో ప్రజలు అంబులెన్స్ కు కాల్ చేయంగానే తక్షణమే సంఘటన స్థలాలకు బయలుదేరాలని, మరియు అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాద బాధితులకు,గర్భిణీ స్త్రీలకు,పాముకాటు బాధితులకు, మరి ఏ ఇతర వైద్య సహాయం కావాలన్నా వారికి ప్రథమ చికిత్స చేస్తూ దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు, జిల్లా ప్రజలు ఉచిత 108 వాహనాలను వైద్య అత్యవసర సహాయం అవసరం ఉన్న 102 మరియు108 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఉచిత వాహనాలు వాడుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర మరియు 108 సిబ్బంది పాల్గొన్నారు

## లంబాడీలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు : గిరిజన విద్యార్థి సంఘం హెచ్చరిక




**నివాస్ న్యూస్ పాల్వంచ**

లంబాడీ సమాజంపై తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, పాల్వంచ ఎస్సై సుమన్ గారికి ఫిర్యాదు అందజేశారు. సమాజం గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం అనైతికమని, ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతమైతే తీవ్రంగా స్పందిస్తామని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరించారు. లంబాడీలపై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తూ వేకిలి చేష్టలు ప్రదర్శించడం సమాజం చూసి ఊరుకోదని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ అనిల్ నాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ కుమార్, పాల్వంచ మండల అధ్యక్షులు ఇస్లావత్ రాంబాబు నాయక్, మండల కో-కన్వీనర్ బానోత్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్త, రిమాండ్కు తరలింపు డీఎస్పీ నల్లపు లింగయ్య






నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భార్య వినోద 28.ను కత్తితో పొడిచి, గొంతు కోసి హత్య చేసిన భర్త కృష్ణారెడ్డి 32.ను రిమాండ్కు తరలించినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. సత్యవార్ గ్రామానికి చెందిన మృతురాలు వినోద, నిందితుడు కృష్ణారెడ్డితో 10 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. మద్యానికి బానిసైన భర్త తరచూ భార్యను వేధించేవాడు. భార్యపై అనుమానం పెంచుకొని, దసరా సందర్భంగా 03.10.2025.న పథకం ప్రకారం కత్తితో హత్య చేసి, అక్కడి నుండి పారిపోయాడు. దర్యాప్తులో భాగంగా భూత్పూర్ ఎక్స్ రోడ్డులో పోలీసులు నిందితుడిని స్కూటీతోపాటు పట్టుకుని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. హత్యలో ఉపయోగించిన కత్తి, వాహనం స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు సమర్థంగా నిర్వహించిన సీఐ రామా లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, మాగనూరు ఎస్సై అశోక్ బాబు మరియు సిబ్బందిని డీఎస్పీ నల్లపు లింగయ్య అభినందించారు.

## కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం -2005 పై అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, రాధికగుప్తా లతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు...









నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 8 సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని చట్టం ద్వారా ప్రయోజనం పొందాలన్నదే సమాచార హక్కు చట్టంయొక్క ముఖ్య ఉద్దేశమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. సమాచార హక్కు చట్టం -2005 వారోత్సవాలలో భాగంగా బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం -2005 పై అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, రాధికగుప్తా లతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం -2005 ఏర్పడి 20 సంవత్సరాలు అవుతున్నదని, ఈ చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు పరుస్తూ ప్రజలలో అవగహన కల్పించేందుకు కమీషన్ అవగహన సదస్సులు నిర్వహించాలని నిర్ణయించిందని అన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలోఈ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయాలలోఈ అవగహన సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి తెలియజేయడమే కాకుండా, ఈ చట్టాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, చట్టం వల్ల కలిగే ప్రయోజనం గురించి ప్రజలలో పూర్తిఅవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి కార్యాలయంలో ఎపిఐఓ, పిఐఓ, అప్పీలేట్ అథారిటీగా నియమిస్తూ,ఆర్టిఐ దరఖాస్తులను స్వీకరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పారదర్శకత, జవాబుదారీతనంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ చట్టంలో తిరస్కరణలకు కూడా కారణాలు తెలిపే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఎపిఐఓ, పిఐఓ దరఖాస్తుదారునితో సానుకూల దృక్పథంతో వ్యవహారించాలని అవసరమైన మేరకు మార్గనిర్దేశం అందించి సానుకూలంగా స్పందిస్తూ సహాకరించాలన్నారు. ప్రతి డిపార్ట్ మెంట్ చేసే పనులు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అందుకు క్రీయాశీలమైన సమాచారం ఇవ్వాలన్నారు. ఈ చట్టం అమలు ద్వారా అవినీతి తగ్గుతుందన్నారు. అనంతరం జిల్లా కోఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమాచార హక్కు చట్టం -2005 పై ఎపిఐఓ, పిఐఓలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చట్టం పై ప్రజల సందేహాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ,ఎఓరామ్మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎపిఐఓ, పిఐఓ, తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమా గౌరి ఆధ్వర్యంలో, జిల్లాలో ప్రత్యేకంగా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ (డి టి ఎఫ్) సమావేశం నిర్వహించబడింది....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 8 జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమా గౌరి ఆధ్వర్యంలో, జిల్లాలో ప్రత్యేకంగా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ ( డి టి ఎఫ్ ) సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన ప్రణాళికలు, ఏర్పాట్లు మరియు సమన్వయ చర్యలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమగ్రంగా చర్చించబడింది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు (5,24,973 మంది) పిల్లలకు పోలియో మోతాదు ఇవ్వడం జరుగుతుంది. ఇందుకోసం జిల్లాలో మొత్తం 1,125 పోలియో బూతులు, 31 మొబైల్ టీములు, 31 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగింది. పల్స్ పోలియో కార్యక్రమం తేదీ 12-10-2025 న అన్ని బూత్‌లలో ప్రారంభించబడుతుంది. అనంతరం 13-10-2025 నుండి 15-10-2025 వరకు గృహ సందర్శనల ద్వారా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. జిల్లాలోని 0-5 సంవత్సరాల పిల్లలందరూ పోలియో మోతాదు తీసుకునేలా తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయాలని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి శ్రీ కౌశిక్, ప్రోగ్రాం అధికారులు డా. మహేశ్వరి, డా. చంద్రకళ, డా. శ్రీదేవి, డా. సత్యవతి, అలాగే జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి, జిల్లా విద్యాధికారి, జిల్లా పబ్లిక్ రిలేషన్ అధికారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మెప్మా అధికారి ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణతే ఉపాధ్యాయుల విజయం

పల్నాడు జిల్లా : **నివాస్ న్యూస్ ప్రతినిధి** విద్యార్థుల ఉత్తీర్ణతే ఉపాధ్యాయుల విజయానికి కొలమానమని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. డిఎస్సీలో భాగంగా ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు మండలం వివేకానంద డీఎడ్ కళాశాలలో 8 రోజులపాటు శిక్షణిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి పనుల్లో తల్లిదండ్రులకు సాయం చేస్తూ చదువుకునే పేద పిల్లలకు, కార్పొరేట్ పాఠశాలల్లో చదివే పిల్లలకు వ్యత్యాసాలు ఉంటాయని చెప్పారు. ఉపాధ్యాయులు వీటిని గమనించాలని, ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లల నేపథ్యాన్ని గుర్తించి పాఠాలు బోధించాలని సూచించారు. విద్యార్థులను ప్రతిభ ఆధారంగా వారిని విభజించి వివిధ రకాల బోధనా పద్ధతులను అవలంబించడం ద్వారా అందరినీ ఉత్తీర్ణులను చేయాలని చెప్పారు. ఉపాధ్యాయులకు బోధనేతర విధులు తగ్గించారని, ఈ సౌలభ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డిఇఒ ఎల్.చంద్రకళ, ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, ఎంఇఒ సయ్యద్ జఫ్రూల్లా, 182 మంది నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫిర్జాదిగూడ లోని ప్రాసెసింగ్ ప్లాంట్ ను ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఐఎఎస్ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా ఐఎఎస్ పరిశీలించారు.....





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 8**

ఫిర్జాదిగూడ లోని ప్రాసెసింగ్ ప్లాంట్ ను ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఐఎఎస్ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా ఐఎఎస్ పరిశీలించారు. బుధవారం ఫిర్జాదిగూడ ప్రాసెసింగ్ ప్లాంట్ లోని తడి చెత్త, పొడి చెత్త ప్రాసెసింగ్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. తడి చెత్తలో ఆహార వ్యర్థాలు, తోట వ్యర్థాలు ఉంటాయి, దీనిని కంపోస్టింగ్ ద్వారా ఎరువుగా మార్చవచ్చని లేదా బయోగ్యాస్ ఉత్పత్తికి వాడవచ్చని అన్నారు. పొడి చెత్తలో ప్లాస్టిక్, కాగితం, గాజు, లోహాలు వంటి పునర్వినియోగం చేయగల పదార్థాలను ఏవిధంగా రీసైక్లింగ్ చేస్తున్నారో పరిశీలించారు. ఈ ప్రక్రియ ద్వారా కాలుష్యం నివారించబడుతుందని, వనరుల సమర్థవంతమైన వినియోగం జరుగుతుందని అన్నారు. ఈపర్యటనలోఫిర్జాదిగూడ మున్సిపల్ కమీషనర్ త్రిల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి ప్రయత్నాన్ని ఖండిస్తున్నాం

**తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సానాది సాయిబాబ**



న్యాయవ్యవస్థలో అత్యున్నత పదవిని కలిగి ఉన్న సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయి పై ఒక న్యాయవాది దాడికి ప్రయత్నించటం దురదృష్టకరమని తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సానాది సాయిబాబ అన్నారు.ఒక న్యాయవాదిగా ఉండి ప్రత్యక్షంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి పూనుకొనటం అనాగరిక చర్యాని తెలిపారు. ఒక న్యాయవాదిగా ఉండి న్యాయవ్యవస్థను గౌరవించాల్సినటువంటి వ్యక్తి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై పాసవికంగా ప్రయత్నించటం హేయ మైనా చర్యాని అన్నారు.దానిని తాను తీవ్రంగా ఖండిస్తున్నాను అని తెలిపారు. ఈ దాడిని ప్రజాస్వామ్య వ్యవస్థల పైన పార్లమెంట్ వ్యవస్థ పైన న్యాయవ్యవస్థలపై దాడిగా పరిగణించాలని కోరారు. దాని పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కఠినంగా శిక్షించాలని కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై విధి నిర్వహణలో ఉండగా ఇలాంటి పాశవిక చర్యలు జరగడం ఏమిటని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందంటే దేశంలో సామాజిక పౌరుల పరిస్థితి ఏమిటని తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సానాది సాయిబాబ ఆందోళన వ్యక్తం చేశారు.ఒక ప్రధాన న్యాయమూర్తి పై దాడికి ప్రయత్నించిన తీరు విస్మయానికి గురి చేసిందని తెలిపారు.చదువుకున్న అజ్ఞాని అని న్యాయవ్యవస్థను గౌరవించాలని తెలిసి కూడా ఒక న్యాయవాదిగా చదువుకున్న నిరక్షరాసుడని దుర్మార్గం హేయమైన చర్యగా ఖండించారు.

## రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మీదుగా రైలు







**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

రైలు వెయ్యాలని జులైలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను విజ్ఞప్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఈ నేపథ్యంలో దీని ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతివ్వాలని కోరుతూ రైల్వే బోర్డుకు దక్షిణమధ్య రైల్వే లేఖ రూ.2,520 కోట్లతో కల్వకుర్తి నుంచి కొండారెడ్డిపల్లి మీదుగా ఏపీలోని మాచర్ల వరకు రైలు తెలుగు రాష్ట్రాల మధ్య నూతన మార్గంలో రైల్వే అనుసంధానత కోసం ప్రతిపాదిత కల్వకుర్తి – మాచర్ల ప్రాజెక్టుకు సంబంధించి వేగవంతం చేయడానికి చర్యలు తొలుత ఈ ప్రాజెక్టు దూరం 100 కి.మీ. అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు కాగా.. తాజా ఎలైన్ మెంట్తో దూరం 126 కి. మీ. కి, అంచనా రూ.2,520 కోట్లకు పెరిగిన వ్యయం


## రాయపూడిలో ఈ నెల 13న సి ఆర్ డి ఏ భవనం ప్రారంభం.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

13న ఉదయం 9.54కి సి ఆర్ డి ఏ ఆఫీస్‌ను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు.

## కోనసీమ జిల్లాలో పేలుడు ఘటనపై మంత్రి లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

మంటల్లో చిక్కుకున్న ఆరుగురు కార్మికులు సజీవ దహనం బాధాకరమన్న లోకేష్. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు లోకేష్ ఆదేశం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. మృతుల కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా మంత్రి నారా లోకేష్

## ప.గో.పాలకొల్లులో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన మంత్రి నిమ్మల.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

మా హయాంలో టిడ్కో గృహాలు 80 శాతం పూర్తి చేశాం. వైసీపీ పాలనలో టిడ్కో ఇళ్లకు రూపాయి కూడా ఖర్చు చేయలేదు. టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టి వచ్చిన నిధులను దారి మళ్లించారు. టిడ్కో ఇళ్లలో పెండి0గ్ పనులు పూర్తిచేసి త్వరలో లబ్ధిదారులకు అందిస్తాం. వైసీపీ హయాంలో మున్సిపాలిటీ నిధులను సైతం దారి మళ్లించారు మంత్రి నిమ్మల రామానాయుడు

## అప్పుల నేపంలో పాఠశాలకు తాళం.

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.బాకీల బూచి చూపి పాఠశాల యాజమాన్యం తాళం వేసి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడంతో తల్లిదండ్రులు ఆందోళన చేపడుతున్న ఘటన మక్తల్ పట్టణంలో చోటు చేసుకుంది. తన పాఠశాలను తాళం వేశారని, స్కూల్ బస్సులను ఎత్తుకెళ్లాలని.. పాఠశాల యాజమాన్యం మక్తల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. సంగంబండ రోడ్ లో ఉన్న ప్రైవేటు హై స్కూల్ పాఠశాల్లో దాదాపు 600 మంది విద్యార్థులతో కోనసాగుఉండగా.. పాఠశాల భవన యజమానికి మూడు సంవత్స రాలుగా కిరాయి ఇవ్వకుండా వేధించడం.. పాఠశాలకు వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులను చేరవేస్తున్న డ్రైవర్ల నుండి తీసుకున్న లక్షలాది రూపాయల రుణం.బాకీలను చెల్లించకపోవడంతో బాధితులు కొందరూ కలిసి బాకీలు చెల్లించాలని పలుమార్లు యజమాన్యాన్ని నిలదీశారు ఇచ్చిన గడువులో పాఠశాల యాజమానురాలు బాకీలు చెల్లించక పోవడంతో అప్పు




ఇచ్చిన వారందరూ ఏకమై పాఠశాలకు ఆదివారం తాళం వేశారు. వీరిద్దరి మధ్య బాకీల 3 ల్లింపులపై రాద్ధాంతం జరుగుతున్నది. హైస్కూల్ తరగతులు చదువుతున్నవిద్యార్థులు విలువైన సమయాన్ని కోల్పోతున్నామని, విద్యార్థులు ఆందోళన పడుతున్నారు.

ఈ సమస్యను డీఈవో దృష్టికి తీసుకెళ్లా : ఎంఈవో అనిల్ గౌడ్

సంగం బండ రోడ్డులో ఉన్న పాఠశాల గత నాలుగు రోజులుగా తాళం వేసి ఉండటాన్ని ఎంక్వయిరీ చేశాం. పాఠశాల యాజమాన్యం పలువురి వద్ద అప్పులు చేయడం.. సరైన సమయానికి చెల్లించలేదు. దీంతో వారందరూ కలిసి పాఠశాలకు తాళం వేశారు. ఈ స్కూల్ లో దాదాపు 650 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో దాదాపు 150 మంది 9, 10వ తరగతి చదువుతున్నారు. వారి చదువుకు ఆటంకం కలుగుతుందని.. విద్యార్థులు విలువైన సమయాన్ని కోల్పోయారని, తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నట్టు డీఈవో దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. డీఈవో ఆదేశాలు వచ్చాక పాఠశాలపై చర్యలు తీసుకుంటాం.

## కాంగ్రెస్ పార్టీ నాకు సంస్కృతి నేర్పించింది: మంత్రి పొన్నం ప్రభాకర్!

**ఆయన బాధ పడినందుకు నేను క్షమాపణ చెప్తున్నా!**

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 08 జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపిన విషయం పాఠకులకు తెలిసిందే. పొన్నం వ్యాఖ్యలపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. పొన్నం క్షమాపణలు చెప్పాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే గౌరవం ఉంటుందని తెలిపారు. మాదిగలు అంటే అంత చిన్నచూపా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సహచర మంత్రిని ఆ మాట అంటే చూస్తూ ఉంటావా అంటూ ఆ సమయంలో అక్కడే ఉన్న మరో మంత్రి వివేక్ వెంకటస్వామిని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిలదీశారు.

అడ్లూరిపై పొన్నం వ్యాఖ్యలను దళిత సంఘాలు తీవ్రంగా ఖండిం చాయి. పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాల ని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. లేదంటే పొన్నం ఇంటిని ముట్టడి స్తామని హెచ్చరించారు.

ఈ క్రమంలో కరీంనగర్‌లో మంత్రి పొన్నం ఇంటి వద్ద పోలీసులు భద్రతను పెంచారు. ఆ ప్రాంతంలో బారికేడ్స్ ఏర్పాటు చేశారు. వివాదం తీవ్రమవుతుండ టంతో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సయోధ్య కుదర్చేందుకు రంగంలోకి దిగారు.

ఈ క్రమంలో బుధవారం మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మంత్రులు



పొన్నం పభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు భేటీ అయ్యారు. వీరితో సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ, శివసేన రెడ్డి, సంపత్ కుమార్, అనిల్, వినయ్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ. చిరునామా కాంగ్రెస్ పార్టీలో పుట్టి పెరిగిన వ్యక్తిగా నేను, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు పార్టీ సంక్షేమం తప్ప ఎటువంటి దురుద్దేశం లేదు. నేను ఆ మాట అనక పోయినా పత్రికల్లో వచ్చిన దాని ప్రకారం ఆయన బాధపడిన దానికి నేను క్షమాపణలు కోరుతున్నా. నాకు అలాంటి ఆలోచన లేదు. నేను ఆ ఒరవడిలో పెరగలేదు, కాంగ్రెస్ పార్టీ నాకు ఆ సంస్కృతి నేర్పలేదని పొన్నం ప్రభాకర్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నేతలమంతా సామాజిక న్యాయం కోసం పనిచేస్తాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాహుల్ గాంధీ సూచన మేరకు 42శాతం రిజర్వేషన్లకు పోరాటం జరుగుతుంది

మేమంతా ఐక్యంగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయం కోసం పనిచేస్తాం. నా సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నా.. కరీంనగర్ లో మాదిగ సామాజిక వర్గం మేమంతా కలిసి పెరిగాం. నాపై అపోహ ఉండవద్దని విజ్ఞప్తి చేస్తున్నా అంటూ పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 08**

ఇద్దరు మంత్రులను తన ఇంటికే ఆహ్వానించిన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కాసేపట్లో మహేష్ గౌడ్ నివాసానికి రానున్న పొన్నం, అడ్లూరి మంత్రుల వివాదానికి ముగింపు పలికే ప్రయత్నం చేయనున్న పీసీసీ చీఫ్ మంత్రుల అంశంపై ఆరా తీసిన ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ వివాదాన్ని పరిష్కరించాలని మహేష్ గౌడ్ కి సూచించిన సీఎం రేవంత్ పొన్నం తనకి క్షమాపణ చెప్పాల్సిందేనని పట్టు పట్టిన మంత్రి అడ్లూరి తాను అడ్లూరిని అనలేదని చెప్తున్న మంత్రి పొన్నం మంత్రులిద్దరూ సమన్వయంతో పనిచేయాలని సూచించనున్న పీసీసీ చీఫ్

# విశాఖకు 83 వేల కోట్ల పెట్టుబడులు

## డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ నిర్ణయం
## ఈ నెల 14న ఢిల్లీలో మంత్రి లోకేష్ ఒప్పందం
## ఉత్తరాంధ్రకు మణిహారం: ఎంపీ కలిశెట్టి హర్షం




**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ పెట్టుబడితో విశాఖపట్నం రూపురేఖలు మారిపోనున్నాయి! భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థలోనే అతిపెద్ద పెట్టుబడిని ప్రకటిస్తూ రూ. 83,000 కోట్లతో విశాఖలో భారీ డేటా సెంటర్ క్లస్టర్‌ను గూగుల్ ఏర్పాటు చేయనుంది. ఈ భారీ ప్రాజెక్టు విశాఖను దేశంలోనే సరికొత్త టెక్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు సిద్ధమవుతోంది. మొత్తం మూడు భారీ క్యాంపస్‌లతో రూపొందే ఈ ప్రాజెక్టు 2028 నాటికి కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఈ చారిత్రక ఒప్పందం భారత్‌ను డిజిటల్ అగ్రరాజ్యంగా నిలుస్తుందని టెక్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రతిపాదనకు పచ్చజెండా ఊపారు. ఈ ఒప్పందం తుది మెరుగులు ఈనెల 14వ తేదీన పడనున్నాయి. ఆ రోజున ఢిల్లీలో గూగుల్ ఉన్నతాధికారులతో రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ చర్చలు జరిపి ఒప్పందాన్ని ఖరారు చేయనున్నారు. గతంలోనే డేటా సిటీల అభివృద్ధిపై చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టడం... ఐటీ, కాపీరైట్ చట్టాల సవరణలను ప్రతిపాదించడం జరిగింది. కేంద్రం కూడా డేటా సెంటర్ల విధానాలపై దృష్టి సారించిన నేపథ్యంలో ఈ పెట్టుబడి ప్రాధాన్యం మరింత పెరిగింది. ఈ ప్రాజెక్టు ద్వారా విశాఖ నగరం ఆర్థికంగా, సాంకేతికంగా దేశంలోనే ముందంజలో నిలవనుంది.

మూడు ప్రాంతాల్లో టెక్ కోట నిర్మాణం...

విశాఖపట్నం జిల్లాలోని అడవివరం, తర్లువాడ గ్రామాలలో, అలాగే అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి గ్రామంలో గూగుల్ ఈ మూడు భారీ డేటా సెంటర్ క్యాంపస్‌లను నిర్మించనుంది. ఈ కేంద్రాలు ఒక్కొక్కటి 1 గిగావాట్ సామర్థ్యంతో అత్యంత ఆధునికంగా రూపొందనున్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మూడు సబ్‌మెరైన్ కేబుల్స్, వాటికి అనుసంధానంగా డెడికేటెడ్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు, హై-స్పీడ్ మెట్రో ఫైబర్ లైన్లు, అధునాతన టెలికాం సౌకర్యాలు ఈ ప్రాజెక్టులో భాగం కానున్నాయి. ఈ కేంద్రాలు 2028 జులై నాటికి పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించి విశాఖను ప్రపంచ డిజిటల్ శక్తిగా మలచనున్నాయి. భవిష్యత్తులో ఏఐ ఆధారిత సాంకేతిక విప్లవానికి నాంది పలకనుంది. ఈ ప్రాజెక్టుతో విశాఖ ప్రపంచ టెక్ పటంలో అత్యంత కీలక కేంద్రంగా ఎదగడం ఖాయమని తెలుస్తోంది.

పెట్టుబడుల హోరులో గూగుల్ దూకుడు...

భారత డేటా సెంటర్ల రంగంలో ఇప్పటికే గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజాలు కలిసి సుమారు 30 శాతం వాటాను కలిగి ఉన్నాయి. అనారాక్ క్యాపిటల్ అంచనా ప్రకారం... గూగుల్ తాజా పెట్టుబడితో ఈ వాటా త్వరలోనే 35 శాతానికి పెరిగే అవకాశం ఉంది. రాబోయే ఐదేళ్ల నుంచి ఏడేళ్ల కాలంలో ఈ రంగంలో రూ. 1.6 లక్షల కోట్ల నుంచి రూ. 2 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. మొత్తం 7.1 గిగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నప్పటికీ అందులో 60 శాతం ప్రాజెక్టులు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా విశాఖ డిజిటల్ భారతదేశంలో నెంబర్ వన్ హబ్‌గా రూపాంతరం చెందనుంది. ఈ పెట్టుబడి స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడంతో పాటు, వేలాది మందికి ఉపాధి అవకాశాలను సృష్టించి, ఆంధ్రప్రదేశ్‌ను టెక్ రంగంలో దేశంలోనే ముందంజలో నిలుపుతుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రకు ఈ డేటా సెంటర్ మణిహారంగా ఉంటుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వక కలయిక

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 8 ఎంపి తో కలిసి ఇల్లందు నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల పరిస్థితులపై ఉపముఖ్యమంత్రి తో ఎమ్మెల్యే చర్చ తెలంగాణ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని ఈరోజు ప్రగతి భవన్ నందు మర్యాద పూర్వకంగా కలసి ఇల్లందు నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల పరిస్థితులపై మహబుబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్తోకలిసి చర్చించిన ఇల్లందు నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్యలి వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ కోరం సురేందర్ ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్



రాంబాబు గ్రంధాలయం మాజీ చైర్మెన్ బోగాళ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఇది గణేష్,సర్ధార్,కంట్రాక్టర్ రాము తదితరులు ఉన్నారు

# మలయాళ హీరోల నివాసాల్లో ఈడీ సోదాలు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 08ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కేరళ, తమిళనాడు, రాష్ట్రంలో మొత్తం 17 చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు. ఇందులో మలయాళ హీరోలు పృథ్వీరాజ్, దుల్కర్ సల్మాన్,ఇళు ళ్ళకూడా ఉన్నాయి, అత్యాధునిక ఖరీదైన లగ్జరీకారులను అక్రమంగా దిగుమతి చేయడం అలాగే విదేశీ డబ్బు లావాదేవీల ఉల్లం ఘనలపై జరుగుతున్న దర్యాప్తులో భాగంగా ఈ దాడులు కొనసాగుతున్నా యి... భూటాన్ నుంచి లగ్జరీ కార్లు దిగుమతి చేసుకున్నారని.. దుల్కర్ సల్మాన్ నివాసంలో ఈడీ అధికారుల తనిఖీలు చేస్తున్నారు. ఏకకాలంలో 17 ప్రాంతాల్లో ఈడీ దాడులు జరుగుతున్నాయి. అటు నటుడు పృథ్వీరాజ్ నివాసంలోనూ ఈడీ బృందాల సోదాలు కొనసాగుతున్నాయి. సెప్టెంబర్‌లో మొదటిసారి సోదాలు చేసిన ఈడీ.. ఇప్పుడు మరోసారి దాడులు



నిర్వహిస్తోంది. లగ్జరీ కార్లను అక్రమంగా దిగుమతి చేసుకున్నా రంటూ..? స్టార్ హీరోల ఇళ్లల్లో ఈడీ అధికారులు ఇలా సోదాలు చేయడంతో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో, భూటాన్ నుండి వాహనాల అక్రమ రవాణా కు సంబంధించిన కేసులపై కస్టమ్స్ విభాగం కూడా దాడులు నిర్వహించింది. ఈడీ తాజా చర్యలు దర్యాప్తును కఠినతరం చేయడం, మరిన్ని ఆధారాలను సేకరించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

# జూబ్లీహిల్స్ బైపోల్ బి ఆర్ ఎస్ కు బిగ్ షాక్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎసు బిగ్ షాక్ తగిలేలా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరు దాదాపు ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతోంది. నవీన్ యాదవ్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడికి స్వయానా అల్లుడు. దీంతో నవీన్ యాదవకు తలసాని మద్దతు ఇవ్వబోతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే బీఆర్ఎస్కు భారీ నష్టం తప్పదు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన మనువాద శక్తుల దాడిని ఖండిస్తూ నిరసన




**హనుకొండ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి :-**

ఈరోజు గోపాల్పూర్ రేణుక ఎల్లమ్మ కాలనీలో సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వి రాజు అధ్యక్షతన హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి వి వీరన్న మాట్లాడుతూ మతోన్మాది రాకేష్ కిషోర్ అనే న్యాయవాది చేసిన దాడి యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు సిజెఐ పై జరిగిన దాడి ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని భారత రాజ్యాంగంపై దాడి అని ప్రపంచ దేశాల ముందు ప్రజాస్వామ్యం ఔన్నత్యాన్ని కించపరిచే చర్య అని సనాతన ధర్మం పేరుతో మతోన్మాద వారసులు బరితెగించి ప్రజాస్వామ్యం వ్యవస్థల్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నారు న్యాయవ్యవస్థపై చేసిన ఈ దాడి దేశ విద్రోహ చర్య అని అన్నారు స్వతంత్ర పోరాటంలో లేని మతోన్మాదులు దేశంపై దేశభక్తిపై గౌరవం లేని దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు డి రమేష్ మరియు ఇతర పార్టీ సభ్యులు సబిత పద్మ శృతి లాలు సాంబయ్య సమ్మయ్య స్వప్న మల్లేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ బిల్లుపై విచారణ వాయిదా..




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును రేపటికి వాయిదా వేసింది. రేపు మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా?, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు?, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా?, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాని ఏజీ కోరింది. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల చేస్తూ సముద్రాల రమేశ్, బుట్టెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు.


# మోహన్ బాబు యూనివర్సిటీకి భారీ ఫైన్




**తిరుపతి నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

సినీ నటుడు మోహన్ బాబు కు ఉన్నత విద్యా కమిషన్ షాకిచ్చింది. తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీలో మూడేళ్లుగా విద్యార్థుల నుంచి అదనంగా రూ.26 కోట్లు వసూలు చేసినట్లు వెల్లడించింది. 15 రోజుల్లోగా ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఆదేశించింది. విచారణ అనంతరం రూ. 15 లక్షల జరిమానా విధించింది. యూనివర్సిటీ లైసెన్స్ రద్దు చేయాలని ప్రభుత్వానికి కమిషన్ సిఫారసు చేసింది.

# రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

రసాయన శాస్త్రంలో ఈ ఏడాది ముగ్గురికి నోబెల్ పురస్కారం లభించింది. సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎం.యాఘిలకు ఈ అవార్డు ప్రకటించారు. మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్‌లో పరిశోధనలకుగాను ఈ పురస్కారం దక్కింది.

# మంత్రుల మధ్య ముగిసిన వివాదం

**హైదరాబాద్, నివాస్ న్యూస్**

అక్టోబర్ 8 తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య వివాదం ముగిసింది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చొరవతో ఇద్దరి మధ్య వివాదానికి తెరపడినట్లైంది. ఎట్టకేలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారు. 'లక్ష్మణ్ బాధ పడిన దానికి నేను క్షమాపణలు కోరుతున్న. లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెప్తున్న. కరీంనగర్‌లో మాదిగ సామాజిక వర్గంతో నేను కలిసి పెరిగా' అంటూ మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు. కాగా.. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో అడ్లూరిని ఉద్దేశించి పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో రచ్చ చెలరేగింది.




పొన్నం వ్యాఖ్యలను అడ్లూరి తీవ్రంగా ఖండించగా.. తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని పొన్నం చెప్పుకొచ్చారు. ఈ వివాదం చిలికిచిలికి గాలి వానగా మారింది. ఈ క్రమంలో మంత్రుల మధ్య సయోధ్య కుదిర్చేందుకు పీసీసీ చీఫ్ రంగంలోకి దిగారు. అందులో భాగంగానే ఈరోజు ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మంత్రులు పొన్నం, అడ్లూరి హాజరయ్యారు.

# 1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

అమరావతి : రాష్ట్రంలో మరో 1,14,824 కోట్ల రూపాయల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం (ఎస్ఐపిబి)లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు ఎస్ఐపిబి సమావేశాలు పది జరగ్గా ఇది 11వ సమావేశం. తాజాగా ఆమోదించిన పెట్టుబడులతో రాష్ట్రంలో 67,218 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఇప్పటి వరకు మొత్తం 7.07 లక్షల కోట్ల పెట్టుబడులు ఆమోదించినట్లు, వీటి ద్వారా 6.20 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని ఆయన అన్నారు. తాజాగా ఆమోదించిన పెట్టుబడుల్లో విశాఖలో 87,520 కోట్ల రూపాయలతో చేపట్టే రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ కూడా ఉంది. దీని ద్వారా 200 మందికి ఉద్యోగాలు లభించనున్నట్లు సమావేశంలో పాల్గొన్న అధికారులు తెలిపారు. దేశంలోనే అతి పెద్ద విదేశీ పెట్టుబడిగా ఉన్న రైడెన్ ప్రాజెక్టు రాష్ట్రానికి వస్తోందని వారు చెప్పారు. రాష్ట్ర మంత్రి లోకేష్ దీనిని సాధించారంటూ ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు మంత్రులు అభినందనలు తెలిపారు. అలాగే అనంతపురంలో యాక్మే ఊర్జా ఒన్ లిమిటెడ్ సౌర విద్యుత్ కేంద్రాన్ని, టాటా పవర్ ఎనర్జీ సంస్థలు చెరో 2 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనున్నాయి. విజయనగరంలో చింతా గ్రీన్ ఎనర్జీ 12,905 కోట్లతో, కర్నూలు జిల్లాలోని ఓర్లకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ 758 కోట్లతో, అనకాపల్లిలో 2,600 కోట్లతో శాన్వీరా ఇండస్ట్రీస్ అధ్వర్యంలో అడ్వాన్స్ కార్బన్ కాంప్లెక్స్, పల్నాడులో 2,260 కోట్లతో శ్రీ సిమెంట్ కర్మాగారం విస్తరణ, అనంతపురంలో 510 కోట్లతో ఏరోస్పేస్, ప్రకాశం జిల్లాలోని దొనకొండలో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ద్వారా 1200 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆమోదం తెలిపారు.

# ఊసరవెల్లిలా ప్రజల జీవితాలను ఆర్థిక చిక్కుల్లో బంధిస్తున్న

## బహుళ మల్టీ లెవెల్ మార్కెటింగ్ విధానం

## ఏడీఎంఎస్' తో ప్రజలకు కావాలి గుణపాఠం -చుంచు కుమార్

## అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

మొదట - ADMS అంటే ఎవరు?
'ఏడీఎంఎస్' అనే పేరుతో మార్కెట్లో కొన్ని సంస్థలు ఎలక్ట్రిక్ బైక్‌లు, స్కూటర్లు అమ్ముతున్నట్లు ప్రకటిస్తున్నాయి.
కానీ వాటి వ్యాపార పద్ధతి సాధారణ విక్రయంలా కాకుండా "బహుళ స్థాయి మార్కెటింగ్" (మల్టీ లెవల్ మార్కెటింగ్) పద్ధతిలో నడుస్తుందని అనేక ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.
ఇక్కడ ఉత్పత్తి అమ్మకం కంటే, ఇతరులను చైన్‌గా తీసుకురావడం ద్వారానే లాభాలు ఇస్తారనేది స్పష్టమవుతోంది.
చైన్ వ్యాపారపు నాటకం వాస్తవానికి పిరమిడ్ పథకం
ప్రథమంగా కొంతమంది లాభం పొందినట్లు చూపిస్తారు.
తరువాత కొత్తవారు చేరడం ఆగిన వెంటనే మొత్తం వ్యవస్థ కూలిపోతుంది.
ఇది "పిరమిడ్ పథకం"గా మారి ప్రజల కష్టార్జిత ధనాన్ని బలి తీసుకుంటుంది.
జాగ్రత్త చెబుతున్న ఎర్ర సంకేతాలు
రోజుకు లక్షల్లో ఆదాయం వస్తుందనే అబద్ధపు వాగ్దానాలు.
ఉత్పత్తి కంటే రిఫరల్‌దారులే ప్రధానమైన వ్యాపార పద్ధతి.
ముందుగానే బుకింగ్ డబ్బు తీసుకొని డెలివరీ ఆలస్యం చేయడం.
క్లిష్టమైన పేమెంట్ ప్లాన్‌లు చూపించి మాయ చేయడం.
స్పష్టమైన షోరూమ్ లేదా సర్వీస్ లేకపోవడం.
నకిలీ టెస్టిమోనియల్స్‌తో నమ్మకం రప్పించడం.
వారంటీ, బిల్లు వివరాలు ఇవ్వకుండా తప్పించుకోవడం.
బాధితుల అనుభవం మాటల్లోనే బైక్
ఎవరికి బైక్ రాలేదు, ఎవరికీ డెఫెక్ట్ బైక్ వచ్చింది.
కస్టమర్ సర్వీస్ లభించకపోవడం సాధారణమైంది.
రిఫరల్ సిస్టమ్ నమ్మి పెట్టుబడి పెట్టినవారు చివరికి చేతులు ఎత్తేశారు.
న్యాయపరమైన దారి బాధితులకు మార్గదర్శకం
చెల్లింపు రశీదులు, బిల్లులు భద్రంగా ఉంచండి.
బ్యాంక్ ట్రాన్సాక్షన్ వివరాలతో సాక్ష్యాలు సేకరించండి.
స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ సెల్‌లో ఫిర్యాదు చేయండి.
కస్టమర్ ఫోరమ్ లేదా వినియోగదారుల కోర్టులో కేసు వేసుకోండి.
సామాజిక మాధ్యమాల్లో అవగాహన పెంచండి.
వ్యక్తిగత రక్షణకు సరళమైన చర్యలు
కొనుగోలు ముందు టెస్ట్ రైడ్ తప్పనిసరిగా చేయండి.
రాతపూర్వక వారంటీ తీసుకోండి.
కంపెనీ యొక్క జీఎస్టీ నంబర్, చిరునామా పరిశీలించండి.
క్యాష్ కాకుండా ట్రేస్ చేయగలిగే పేమెంట్ పద్ధతి ఉపయోగించండి.
నకిలీ రివ్యూలు కాకుండా నిజమైన రివ్యూలు చదవండి.
"ఇప్పుడే ఆఫర్" అంటూ ఒత్తిడి తెస్తే అర్థం చేసుకోండి under అది మోసపు పద్ధతి కావచ్చు.
ప్రజల అవగాహనే రక్షణ:
ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సరళమైన సందేశం పంచండి ం
"బుకింగ్ చేయేముందు ఇన్వాయిస్, టెస్ట్ రైడ్, వారంటీ తప్పక చూడండి ం జాగ్రత్తగా ఉండండి."
కుమార్ చెప్పే మాటలు సమాజానికి సూచనలు:
"మోసానికి కాదు ం న్యాయానికి నిలబడు."
"డబ్బు కంటే నమ్మకం విలువైనది."
"భారీ వాగ్దానాల వెనుక భారీ మోసం దాగి ఉంటుంది."
"నమ్మకం ఇవ్వకముందు డాక్యుమెంట్ చూడటం తెలివి."
"సమాజం జాగ్రత్తగా ఉంటే మోసగాడికి స్థలం ఉండదు."
జనావగాహనకు పిలుపు చుంచు కుమార్ పిలుపు:
అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ పేర్కొన్నారు .
"ఇలాంటి మల్టీ నేషనల్ నెట్‌వర్క్ కంపెనీలను ప్రభుత్వ అనుమతులు ఉన్నాయనే పేరుతో నమ్మవద్దు.
ప్రజల కష్టార్జిత డబ్బును రక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి.
ఎవరైనా ఇలాంటి వ్యాపారంలో మోసపోతే వెంటనే పోలీస్ లేదా సైబర్ సెల్‌లో ఫిర్యాదు చేయండి."
ప్రజా బోధ ం వేమన స్ఫూర్తితో
"మోసపు మాటలు మానవుడి మన్నన తీస్తాయి,
మానసిక జాగ్రత్తే మానవుని రక్షిస్తుంది."
ప్రజల నమ్మకాన్ని ఆయుధంగా చేసుకున్న మోసగాళ్లను నిలువరించేది ప్రజల అవగాహన మాత్రమే.
మనం ఒక్కొక్కరం జాగ్రత్త పడితే, వేలమంది భవిష్యత్తు రక్షించబడుతుంది.

# ఒరిస్సా నుంచి బస్సులో వస్తున్న 20 కేజీల గంజాయి స్వాధీనం.

## ఒడిస్సా కు చెందిన నిందితుడి అరెస్ట్.

### పట్టుకున్న గంజాయి విలువ రూ.11 లక్షలు గా ఉంటుందని అంచనా.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

నాలుగు బ్యాగుల్లో గంజాయిని నింపుకొని, ఒరిస్సా నుంచి హైదరాబాద్ కు వచ్చే వోల్వో బస్సులో లోని లగేజ్ బాక్స్ లోను పెట్టి దర్జాగా లోపల ఏసి బస్సులో కూర్చొని హైదరాబాద్ కు వస్తున్న ఒడిస్సా కు చెందిన నాభి నాయక్ అలియాస్ హరి కి సంబంధించిన 20.600 కేజీల గంజాయిని రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ టీం పట్టుకున్నారు.

వివరాల్లోకి వెళితే..

గతంలో భారీగా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ హైదరాబాద్ రాయదుర్గం ప్రాంతంలో ఎస్ఓటి పోలీసులకు పట్టుబడిన నాభిన్ నాయక్ అలియాస్ హరి ఒరిస్సా నుంచి నాలుగు బస్తాల్లో 20 కేజీలకు పైగా గంజాయిని తీసుకువస్తూ ఉన్నాడనే సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ రంగారెడ్డి జిల్లాకు చెందిన ఏఈఎస్ జీవన్ కిరణ్ సిఐలు సుభాష్ చందర్ ఇతర సిబ్బందిని కలిసి రామోజీ ఫిలిం సిటీ వద్ద బస్సును నిలిపి తనిఖీలు నిర్వహించి అందులో ఉన్నటువంటి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

గంజాయిని తూకం వేయగా 20.600 కేజీలుగా ఉన్నట్లు గుర్తించారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.11 %శ్రీఖఎం%మేర ఉంటుందని అంచనా వేశారు.

గంజాయిని పట్టుకున్న టీంలో ఏఈ ఎస్ జీవన్ కిరణ్ సిఐలు సుభాష్ చందర్ బాలరాజు ఎస్ఐలు వెంకట్ రవి అఖిల్ తో పాటు సిబ్బంది ఉన్నారు.

పట్టుకున్న గంజాయిని నిందితుడిని హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

గంజాయిని పట్టుకున్నటువంటి ఎన్ఫోర్స్మెంట్ టీంను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాస్ ఖాసీం, డిప్యూటీ కమిషనర్ పి దశరథ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్లు అభినందించారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీఆర్ఎస్ ఫోకస్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 08**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై బీఆర్ఎస్పార్టీ కసరత్తు ప్రారంభించింది,జూబ్లీహిల్స్ సిట్టింగ్ సీటును ఎలాగైనా నిలుపుకోవాలన్న పట్టుదలతో కారు పార్టీ టాప్‌గేర్‌లో దూసుకెళ్తోంది. ఉప ఎన్నికలో గెలుపు కోసం వ్యూహాలకు పదునుపెడుతూ ముందుకు సాగుతోంది. నోటిఫికేషన్ కంటే ముందే మాగంటి గోపీనాథ్, సతీమణి మాగంటి సునీతను,బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించింది, దీంతో షెడ్యూల్ రావడంతో మరింత దూకుడుపెంచింది. ప్రచారాన్ని కూడా పరుగు లు పెట్టించేందుకు కార్యా చరణ రూపొందిస్తోంది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్,ఈరోజు కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, గ్రేటర్ హైదరాబాద్‌లోని పార్టీ కార్పొరేటర్లతో వేర్వేరుగా సమావేశాలు జరపనున్నారు. ఎన్నికల ప్రచారం, రోడ్ షోలు, ర్యాలీలపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే హరీష్ రావు, తలసాని సహా.. సీనియర్ నేతలతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సమాలోచనలు చేసిన కేటీఆర్, కాంగ్రెస్ బీజేపీలకు అవకాశం ఇవ్వకుండా ఎన్నికల్లో పైచేయి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.



# రేపే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రేపు (అక్టోబర్ 09) స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్లపై సుదీర్ఘ వాదనలు విన్న హైకోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. దీనిపై పిటిషనర్ల తరపు లాయర్లు రేపు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకుండా చూడాలని కోరగా హైకోర్టు పట్టించుకోలేదు. దీంతో రేపు యథావిధిగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ కానుంది.

# ఈపీఎఫ్ఓ కనీస పింఛన్ రూ.2,500కు పెంపు?




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

ఈపీఎఫ్ వో చందాదారులకు కనీస పింఛన్ రూ.2,500కు పెంచే అవకాశం ఉంది. అక్టోబర్ 10, 11న జరిగే ట్రస్టీల భేటీలో దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. కేంద్రం ఆమోదం తర్వాతే ఇది అమల్లోకి రానుందట. అయితే ఉద్యోగ సంఘాలు మాత్రం పింఛన్ రూ.7,500కు పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం నెలకు రూ.1,000 పింఛన్ అందుతుండగా... 10 ఏళ్ల రెగ్యులర్ సర్వీసు, 58 ఏళ్లు పూర్తి చేసుకున్న వారు ఈ పింఛన్2కు అర్హులు.

# కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులను నియమించిన కూటమి ప్రభుత్వం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

పాలకమండలికి 16 మంది సభ్యుల నియామకం జనసేనకు 2, బీజేపీకి 1 కేటాయింపు

1.కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు

| | పేరు | నియోజకవర్గం పేరు | పార్టీ |
|---|---|---|---|
| 1 | చంద్రశేఖర్ రెడ్డి | పూతలపట్టు (ఎస్సీ) | టీడీపీ |
| 2 | డాక్టర్ బి.వి. నరేష్ | కుప్పం | జనసేన |
| 3 | పరిమి చంద్రకళ | తాడిపత్రి | టీడీపీ |
| 4 | కె.ఎస్. అనసూయమ్మ గంగాధర | నెల్లూరు (ఎస్సీ) | టీడీపీ |
| 5 | కాథి సుధాకర్ రెడ్డి | పూతలపట్టు (ఎస్సీ) | టీడీపీ |
| 6 | సంధ్యారాణి | దేవరకొండరాజంపేట | టీడీపీ |
| 7 | శ్రీమతి సునీతా గుంటుపల్లి (w/o జి. కుమారస్వామి) | ప్రత్తిపాడు (ఎస్సీ) | టీడీపీ |
| 8 | కొత్తపల్లి శివ ప్రసాద్ | పూతలపట్టు | జనసేన |
| 9 | టి.వి. రాజ్యలక్ష్మి | కర్నూలు | టీడీపీ |
| 10 | వుట్ల నాగరాజు నాయుడు | పూతలపట్టు (ఎస్సీ) | టీడీపీ |
| 11 | శ్రీపతి సతీష్ | తెలంగాణ టీజీ | టీడీపీ |
| 12 | పెరుమాళ్ సుబ్రమణ్యం రెడ్డి | పూతలపట్టు (ఎస్సీ) | బీజేపీ |
| 13 | కిలపర్తి రాజేశ్వరి | మాడుగుల | టీడీపీ |
| 14 | పి. పద్మలత కనకరాజు | చంద్రగిరి | టీడీపీ |
| 15 | వసంత | కుప్పం | టీడీపీ |
| 16 | వి. శ్రీవాణి | పీలేరు | టీడీపీ |

# టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను మోసగించిన జగన్

పాలకొల్లు : జగన్ టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను రుణగ్రస్తులను చేసి నిలువునా మోసగించారని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో రూ.కోట్ల వ్యయంతో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కూటమి నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవనం, గౌడ, శెట్టిబలిజ భవనం, ముస్లిం షాదీఖానా, టిడ్కో ఇళ్లు, వంతెన, ప్రభుత్వాసుపత్రి భవనం, పార్కులు, ఎన్‌టిఆర్ కళాక్షేత్రాల్లో జరుగుతున్న పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ టిడ్కో ఇళ్లకు సంబంధించి మిగిలిన లబ్ధిదారులకు ఇళ్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, పూర్తవగానే అప్పగిస్తామని చెప్పారు. టిడిపి ప్రభుత్వంలో 50 పడకల ప్రభుత్వాసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచి ఆసుపత్రి భవనానికి రూ.12.60 కోట్లు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

# భూదాన్ భూమిలో మట్టి మాఫియాలో కాంగ్రెస్ నేత...!

## కురవి మండలం నల్లెల్ల గ్రామంలో అక్రమ మట్టి త్రవ్వకం ఉధృతి





మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 8 మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, నల్లెల్ల గ్రామం ఊరబోడు పరిసర ప్రాంతాల్లో మట్టి దోపిడీ ఆందోళనకర స్థాయికి చేరుకుంది. ప్రజా ఆస్తిని స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటున్న రాజకీయ నేతలు, అధికారుల నిర్లక్ష్యం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టి అమ్మకాల్లో లక్షల రూపాయలు సంపాదిస్తున్న కాంగ్రెస్ మండల నాయకుడు, ఓ ఎమ్మెల్యే అండతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మూడు సంవత్సరాల క్రితం భూదాన్ భూమి కబ్జా చేసి, భార్య పేరపై అక్రమ పట్టా పొందినట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. దేవత పేరుతో ఊరబోడుకు సిసి రోడ్డు నిర్మాణం పేరుతో కాంట్రాక్టర్లకు మట్టి అమ్మకాలు సాగుతున్నాయి.వందలాది టిప్పర్లతో మట్టి అక్రమ తరలింపు జరుగుతుండగా, గ్రామ రహదారులు ధ్వంసమై, దుమ్ము దూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల విఫలం రెవిన్యూ, మైనింగ్, గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని స్థానిక ప్రజలు ఆరోపించారు.

ప్రతిపక్ష నాయకుల స్పందన

సీపీఎం నాయకులు ఎస్.డి. ఖాజా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోంది. మట్టి అక్రమ త్రవ్వకంపై వెంటనే చర్యలు తీసుకోవాలి" అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి డి.వై. గిరి వ్యాఖ్యానిస్తూ భూదాన్ భూమిని పట్టా భూమిగా మార్చిన రెవిన్యూ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, అక్రమ పట్టా పొందిన కాంగ్రెస్ నేతపై పోలీస్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాకు మైనింగ్ అనుమతి ఉందని కాంట్రాక్టర్లు చెబుతున్నప్పటికీ, ఆ భూమిపై ఒక గుత్తేదారు మైనింగ్ అప్లికేషన్ పెండింగ్‌లో ఉందని సమాచారం. ఈ పరిస్థితుల్లో ఇతరులకు మట్టి త్రవ్వకం అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

కథనం : బేతమళ్ళ సహదేవ్ జిల్లా బ్యూరో చీఫ్, మహబూబాబాద్

# రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు 1000 కోట్లు నిధులు మంజూరు

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

R&B Department – SHs & MDRs - Administrative sanction for an amount of Rs.400.00 Crores (Rupees Four hundred Crores only) for (108) works of State Highway andRs.600.00 Crores (Rupees six hundred Crores only) for (166) works of Major District Roads (MDR Plan) to make the roads pothole free on a priority basis under SASCI - Accorded - Orders - Issued.

---

TRANSPORT, ROADS AND BUILDINGS (ROADS-IV) DEPARTMENT

G.O.RT.No. 531 Dated: 08-10-2025

Read:

From the Engineer-in-Chief (R&B), MDR, Letter No.MDR&SH additional Plan/DCE(R)/ EE(TEC)/ DEE4/ AEE-1/ 2025-26, Dated:26.08.2025.

****

**ORDER:**

In the reference read above, the Engineer-in-Chief (R&B), MDR, has requested the Govt., to accord administrative sanction for an amount of Rs.1000.00 Crores to make the roads pothole free on priority basis under MDR and SH Plan as detailed below:-

| Sl. No. | Category of the Road | No of works | Length in Km | Amount Rs in Crores |
|---|---|---|---|---|
| 1 | SH Additional Plan Proposals | 108 | 771.95 | 400.00 |
| 2 | MDR Additional Plan Proposals | 166 | 1332.14 | 600.00 |
| | **Total** | **274** | **2104.09** | **1000.00** |

2. Government after careful examination of the proposal, hereby accord administrative sanction for an amount of Rs.400.00 Crores ( Rupees Four hundred Crores only) for (108) State Highway works under the Head of Account 5054-01-337-11-SH 10-530-531(SH Plan); and Rs.600.00 Crores (Rupees six hundred Crores only) for (166) works of Major District Roads (MDR Plan) under the Head of Account 5054-04-337-11-SH(09)-530-531 to make the roads pothole free on a priority basis and the works shall be included in SASCI. The list of works is appended as Annexures I & II to this order.

3. The Engineer-in Chief (R&B) State Roads and Chief Engineer (R&B) SH &MD, APRDC, Vijayawada, shall take further necessary action in the matter accordingly.

4. This order is issued with the concurrence of Finance (FMU.TR&B) Department vide their Fin U.O.No:FIN01-FMU0PC(TRBD)/1/2025-FMU-TR-B, Computer No: 2745508, Dated:24.09.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OFANDHRA PRADESH)

M.T. KRISHNA BABU
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Engineer -in-Chief(R&B) State Roads, Vijayawada, A.P.
The Chief Engineer (R&B) SH &MD, APRDC, Vijayawada, A.P.

P.T.O

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

రాష్ట్రంలో 274 రోడ్డు పనుల కోసం రూ. 1000.00 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. స్టేట్ హైవేస్ (SHs): 108%పనులకు రూ. 400.00 కోట్లు మంజూరు చేయబడింది. మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్ (MDRs): 166 పనులకు రూ. 600.00 కోట్లు మంజూరు చేయబడింది.

# ఇక నా మెయిల్ ఐడీ ఇదే... జీమెయిల్ కు గుడ్ బై చెప్పి జోహో మెయిల్ కు మారిన అమిత్ షా

ఆత్మనిర్భర్ భారత్ దిశగా మరో అడుగు

తన కొత్త ఈమెయిల్ అడ్రస్‌ను సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన అమిత్ షా

కొద్ది రోజుల క్రితమే జోహోకు మారిన రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్

ప్రభుత్వ కార్యాలయాల్లో జోహో యాప్స్ వాడాలని విద్యాశాఖ ఆదేశాలు

'ఆత్మనిర్భర్ భారత్'లో భాగంగా స్వదేశీ టెక్నాలజీకి ప్రోత్సాహం

చెన్నైకి చెందిన శ్రీధర్ వెంబు స్థాపించిన సంస్థే జోహో




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

దేశీయ టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన అధికారిక ఈమెయిల్ సేవలను గూగుల్‌కు చెందిన జీమెయిల్ నుంచి స్వదేశీ సంస్థ అయిన 'జోహో మెయిల్'కు మార్చుకున్నారు. ఈ మార్పును ఆయన స్వయంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా ప్రకటించారు. "అందరికీ నమస్కారం, నేను జోహో మెయిల్‌కు మారాను. దయచేసి నా ఈమెయిల్ అడ్రస్‌లో మార్పును గమనించగలరు. నా కొత్త ఈమెయిల్ చిరునామా: %ఖుఎ్ఠంష్త్రుష్ఠ.ఎిజూఏఓశీష్త్రశీఖిఅశ్రీ.ఱఅ%. భవిష్యత్తులో నాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేవారు ఈ చిరునామాను ఉపయోగించగలరు" అని తన పోస్టులో అమిత్ షా పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు స్వదేశీ సాంకేతికత వైపు మొగ్గు చూపడం ఇదే మొదటిసారి కాదు. కొద్ది రోజుల క్రితమే కేంద్ర రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా జోహో ప్లాట్‌ఫామ్‌కు మారారు. డాక్యుమెంట్లు, స్ప్రెడ్‌షీట్లు, ప్రజెంటేషన్ల కోసం ఇది ఒక అద్భుతమైన వేదిక అని ఆయన ప్రశంసించారు. ప్రధాని పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులు, సేవలను స్వీకరించాలని ఆయన కోరారు. మరోవైపు, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కూడా తమ అధికారులందరూ అధికారిక పనుల కోసం జోహో ఆఫీస్ సూట్‌ను ఉపయోగించాలని ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. మైక్రోసాఫ్ట్ ఆఫీస్, గూగుల్ వర్క్‌స్పేస్ వంటి విదేశీ ప్లాట్‌ఫామ్‌లకు బదులుగా జోహో రైటర్, జోహో షీట్, జోహో షో వంటి వాటిని వాడాలని స్పష్టం చేసింది. ఈ కొత్త ప్లాట్‌ఫామ్‌పై అధికారులకు అవగాహన కల్పించేందుకు ఎన్ఐసీ (NIC) ద్వారా ప్రత్యేక సహాయం అందిస్తున్నట్లు ప్రభుత్వ సర్క్యులర్‌లో తెలిపారు. చెన్నైకి చెందిన శ్రీధర్ వెంబు స్థాపించిన జోహో, ప్రపంచ సాఫ్ట్‌వేర్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం గమనార్హం. ఇటీవలే జోహో అభివృద్ధి చేసిన 'అరట్టై' మెసేజింగ్ యాప్ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ రంగంలో నెంబర్ వన్ గా ఉన్న వాట్సాప్ కు సవాల్ విసురుతోంది.


# కోనసీమరాయవరంలో భారీ అగ్నిప్రమాదం,




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

ఆరుగురు మృతి మరో ఆరుగురికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు బాణసంచా తయారీ కేంద్రంలో ఎగిసిపడుతున్న మంటలు మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది

# కోనసీమ జిల్లాలో అగ్నిప్రమాదంపై స్పందించిన హోం మంత్రి అనిత




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది మంటలు అదుపులోకి వచ్చాయి. క్షతగాత్రులకు మెరుగైన వైద్యంఅందించాలని అధికారులను ఆదేశించిన హోం మంత్రి.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు టిడిపి దూరం?

**అమరావతి నివాస్ న్యూస్**

అక్టోబర్ 08 జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ ను ఈసీ విడుదల చేసిన విషయం తెలిసిందే. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ జరగ నుంది. నవంబర్ 14న కౌంటింగ్ నిర్వహించను న్నారు. ఈ ఎన్నికకు సంబంధించి ఈనెల 13న నోటిఫికేషన్ విడుదల కానుంది. గత ఎన్నిల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విజయం సాధించిన మాగంటి గోపీ నాథ్ అకాల మరణంతో ఈ ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించింది. మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను బీఆర్ఎస్ బరిలోకి దింపింది. దీంతో ఆమె ఇప్పటికే ప్రచారపర్వంలో దూసుకెళ్తున్నారు. అయితే, అధికార కాంగ్రెస్ పార్టీ బలమైన అభ్యర్థిని బరిలోకి దింపేందుకు కసరత్తు చేస్తోంది. బీసీ వ్యక్తిని బరిలోకి దింపుతామని ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం స్పష్టం చేసింది. రెండు రోజుల్లో అభ్యర్థిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించనుంది.

మరోవైపు బీజేపీ ఉప ఎన్నిక పోరులో సత్తా చాటేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఈ మూడు పార్టీలతో పాటు టీడీపీ కూడా పోటీలో ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. అయితే,



ఈ అంశంపై చంద్రబాబుతో తెలంగాణ టీడీపీ ముఖ్య నేతలు మంగళవారం రాత్రి భేటీ అయ్యారు.

అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వెళ్లిన నేతలతో ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మంగళవారం అర్ధరాత్రి వరకు టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. జూబ్లీహి ల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసే విషయంపై సుదీర్ఘంగా చర్చించారు.

తెలుగుదేశం, జనసేన, బీజేపీల మధ్య ఏపీలో పొత్తు ఉన్నందున.. తెలంగాణలో బీజేపీకి వ్యతిరేకంగా వెళ్లలేమని తెలంగాణ టీడీపీ నేతలకు చంద్రబాబు స్పష్టం చేశారు. బీజేపీ మద్దతు అడిగితే కలిసి పనిచేయాలని, లేదంటే తటస్థంగా ఉండాలని చంద్రబాబు వారికి సూచించారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఎట్టిపరిస్థితుల్లో మద్దతు ఇచ్చేది లేదని తెలంగాణ టీడీపీ నేతలకు చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల్లో టీడీపీ పట్ల అభిమానం ఉందని, జనంలో ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు. మొత్తానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయరాదని ఈ సమావేశంలో చంద్ర బాబు తెలంగాణ టిడిపి నేతలకు సూచించారు.


# తాడ్వాయి నేడు మేడారం హుండీల లెక్కింపు



**ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క, సారలమ్మ వనదేవతల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హుండీలను బుధవారం లెక్కించనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల ఆలయ ప్రాంగణాలలో ఏర్పాటు చేసిన హుండీలను హుండీల కౌంటింగ్ హాల్లో లెక్కించనున్నారు. ఈ లెక్కింపు ప్రక్రియలో రెవెన్యూ, పోలీస్ అధికారులు, పూజారులు హాజరుకానున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక: బీజేపీ టికెట్ కోసం మాధవీ లత ప్రయత్నాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

రాష్ట్ర రాజధానిలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ నేత మాధవీ లత, పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరినట్లు తెలిపారు. ఇందుకోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డా. లక్ష్మణ్ లను కలిసినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అవకాశం వస్తే ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉంటానని మాధవీ లత స్పష్టం చేశారు. అవకాశం రాకపోయినా, పోలింగ్ బూత్ బాధ్యతలు ఇచ్చినా సంతోషంగా స్వీకరించి గెలుపు కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కట్టితీరుతాం



**హైదరాబాద్, నివాస్ న్యూస్ అక్టోబర్ 8**

తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని కట్టి తీరుతాం. రెండు అలైన్‌మెంట్లను పరిశీలిస్తున్నామని, ఈనెల 22 నాటికి ఒక దానిని ఖరారు చేస్తాం. మొదటి అలైన్‌మెంట్‌లో తుమ్మిడిహెట్టి–మైలారం 71.5 కి.మీ గ్రావిటీ కెనాల్, 14కి.మీ టన్నెల్ ద్వారా సుందిళ్లకు నీటి తరలింపు, రెండో అలైన్ మెంట్ లో పంపింగ్ స్టేషన్‌తో ఎల్లంపల్లికి నేరుగా నీటిని తరలించే ప్లాన్ లో ఉన్నాం నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# రేపు, ఎల్లుండి నిట్‌లో టెక్రియా 2కె25

తాడేపల్లిగూడెం :**నివాస్ న్యూస్ ప్రతినిధి** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఎపి నిట్)లో ఈ నెల 10, 11వ తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించనున్న టెక్రియా 2కె25 కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రాత్రి ప్రాంగణంలోని గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన కర్టెన్‌రైజర్ కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో వైజ్ఞానిక స్పృహను పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలు చేస్తూ సమాజహిత పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. టెక్రియా కార్యక్రమాలు ఈ నెల 10, 11న నిర్వహించనున్న టెక్రియా కార్యక్రమాలు రోబోటిక్స్, ఆటోమేషన్, అల్టిమేట్ డ్రోన్, డ్రోన్ ఛాలెంజ్, సెరెనిటీ రూమ్, ఇంజినీర్స్ డ్రైవ్ వే, రిథమ్ రియాల్టీ, షేర్ లాక్డ్, షార్ట్ ఫిలిం, గైరో మేజ్ ఛాలెంజ్, డిస్ఎక్స్ట్రీమ్, టెక్ ఎక్స్పో, ఎరిస్, మెటీరియల్ మైండ్స్ పోస్టర్ షో కేస్, కాస్ ఏ థాన్, డ్రోన్ వర్క్‌షాప్, హోవర్ నోవ, నేచర్ హంట్, బింగో బ్లోసమ్, కెరీర్ గ్యాలరీ, షూట్ ద వరల్డ్, టిక్ ఆర్కేడ్, విజనరీ, ఎఫ్ 1 ద రేస్, స్టార్ట్ అప్ ఎస్కేప్ రూమ్, ఇన్నోవేషన్ ఎక్సిబిట్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.హిమబిందు, డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ పి.రమేష్ పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

పెనుమంత్ర : **నివాస్ న్యూస్ ప్రతినిధి** వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్ల ఆర్థిక పరమైన, వైద్య పరమైన సమస్యలను మానవతా దృక్పథంతో సత్వరం పరిష్కరించాలని పెన్షనర్స్ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కొత్త సత్యనారాయణ మూర్తి, పాలా ప్రసాద్ కోరారు. బుధవారం మార్టేరులోని రోటరీ క్లబ్ వద్ద మండలం లోని ఉద్యోగ ప్రభుత్వ పెన్షనర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం సబ్ ట్రెజరీ అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నూతన కార్యవర్గ సభ్యులు జి.కేశవ రెడ్డి, ఎస్.నందన్‌కుమార్, కె.వెంకటలక్ష్మి, టి.సత్యనారాయణ, పి.నర్సిరెడ్డి, బి.సత్తిపండు, పి.నాగిరెడ్డి పాల్గొన్నారు.